# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.29.07.2025.

## గంజాయి ఇతర మత్తు పదర్ధాలకు దూరంగా ఉండండి......మహిళా పోలీస్ స్టేషన్ ఏ.సి.పి.శ్రీ టి.డి.ప్రసాద్ గారు.

## జక్కంపూడి వై.ఎస్.ఆర్ కాలనీ లో పర్యటించిన మహిళా పోలీస్ స్టేషన్ ఏ.సి.పి. మరియు ఇతర పోలీస్ అధికారులు.

ఎన్.టి.ఆర్.జిల్లానందు శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారి పర్యవేక్షణలో మహిళా పోలీస్ స్టేషన్ ఎ.సి.పి. శ్రీ టి.డి.ప్రసాద్ గారు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ చిన్న కొండలరావు, మహిళా పి.ఎస్.ఇన్స్పెక్టర్ శ్రీమతి వాసవి గారు మరియు ఈగల్ టీం వారి వారి సిబ్బందితో కలిసి కొత్త పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్కంపూడి వై.ఎస్.ఆర్ కాలని లో పర్యటించినారు.

ఈ నేపథ్యంలో అక్కడి ప్రజలతో ఎ.సి.పి. శ్రీ టి.డి.ప్రసాద్ గారు మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదర్ధాల వినియోగం వలన కలిగే అనర్ధాల గురించి, సైబర్ నేరాల గురించి, మహిళలకు శక్తి యాప్ వలన ఉపయోగాల గురించి తెలియజేసి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి ఇతర మత్తు పదార్ధాల అక్రమ రావణా చేసినా మరియు విక్రయించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అటువంటి వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని హెచ్చరిస్తూ వారికి మత్తు పధార్ధాలను సేవించడం వలన కలిగే అనార్ధాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

అదేవిధంగా ది.**28.07.2025** తేదీన ఇంటర్ సెప్టర్ మరియు యాంటీ నార్కోటిక్ /ఈగల్ టీం బృంధాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించి 135 మంది వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం మరియు వారిలో 75 మంది అనుమానిత వ్యక్తులను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైజ్ ద్వారా తనిఖీ చేయగా ఇద్దరు అనుమానితులను గుర్తించి వారి సంబందిత పోలీసు స్టేషన్ లలో తదుపరి చర్య నిమిత్తం అప్పగించడం జరిగింది. ఓపెన్ ప్రదేశాలలో మధ్యం సేవించిన 36 మందిని అదుపులోనికి తీసుకుని తగు చర్య నిమిత్తం వారిని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి అప్పగించడం జరిగింది. అనుమానిత 10 పాన్ షాప్స్/బడ్డీ కోట్లను తనిఖీ చేయడం జరిగింది. ఈ క్రమంలో  లేడీస్ హాస్టల్స్ సమీపంలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

★★★